కలప పట్టివేత

కారులో పట్టుబడ్డ కలప దుంగలు

కడెం, సెప్టెంబర్ 22: అక్రమంగా రవాణా చేస్తున్న కలప దుంగలను అటవీ అధికారులు పట్టుకున్నారు. డీఆర్వో సిద్ధార్థ తెలిపిన వివరాల ప్రకారం...కడెం మండలంలోని కల్లెడ వైపు నుంచి అనుమానాస్పదంగా వస్తున్న కారును పాండ్వాపూర్ చెక్‌పోస్ట్ సమీపంలో కారును అటవీ శాఖ సిబ్బంది ఆపేందుకు యత్నించగా, వారిని దాటవేస్తూ అతివేగంతో వెంబడించి పట్టుకున్నారు. ఈ కారులో 10 టేకు దుంగలు దొరకడంతో కడెం రేంజ్ కార్యాలయానికి తరలించారు. వీటి విలువ రూ. 60 వేల వరకు ఉంటుందని డీఆర్వో సిద్ధార్థ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కారు బోల్తా -ఒకరి మృతి

తాంసి(తలమడుగు), సెప్టెంబర్ 22 : మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్ వస్తున్న కారు ప్రమాదవశాత్తు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరణ ప్రకారం.. శనివారం అర్ధరాత్రి లక్ష్మీపూర్ శివారులో కారు అదుపు తప్పి లోయలో పడింది. తీవ్రగాయాలతో బైన్వాడ్ ఏక్‌నాథ్(46) అక్కడికక్కడే మృతి చెందగా, పవార్ హన్మాండ్లుకు గాయాలవడంతో అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. అతివేగంతోనే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజమ్మ తెలిపారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 22 : నిర్మల్ పట్టణంలో రోడ్డు పక్కన భిక్షాటన చేసుకునే అనాథ వ్యక్తికి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు నిర్మల్ పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్, హ్యాపీ ఫేసెస్ సంస్థ యువకులు. అనాథ వ్యక్తి చనిపోవడంతో మృతదేహాన్ని పోలీసులు ఏరియా దవాఖానకు తరలించారు. అంత్యక్రియలు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో పోలీసులు వీరికి సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న వీరు అక్కడికి చేరుకొని అంత్యక్రియలు నిర్వహించారు. యోగేశ్ సాయి, రాజు, కిశోర్, సాయిలు, నవీన్‌ను పట్టణ వాసులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

గురుకుల విద్యార్థినికి గోల్డ్ మెడల్

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 22: మండలం కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లోని గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థిని జూనియర్ అథ్లెటిక్స్ విభాగంలో బంగారు పతకం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ హరిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్ కళాశాల సిబ్బందితో కలిసి అభినందించారు. కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న అశ్విని ఈ నెల 20న హెదరాబాద్‌లోని ఉస్మానియ యూనివర్సిటీలో జరిగిన అండర్-20 హైజంప్ విభాగంలో పతకం సాధించిందని పేర్కొన్నారు.

అంబేద్కర్ భవన అభివృద్ధికి కృషి చేయాలి

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 22 : ఇంద్రవెల్లి మండలకేంద్రంలోని అంబేద్కర్ భవనంతోపాటు దళితుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే అన్నారు. ఆదివారం ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేతో కలిసి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందించారు. అంబేద్కర్ భవనం అభివృద్ధితోపాటు కల్యాణ మండపం మంజూరి, దళితుల అభున్నతి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్‌వాగ్ సందీప్, మండలాధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, మాజీ మండలాధ్యక్షుడు సోమోరే నాగోరావ్, జిల్లా నాయకులు జితేందర్, దళిత సంఘాల నాయకులు మస్కే రాజ్‌వర్ధన్, దిలీప్‌మోరే, సునీల్, లక్ష్మణ్, సత్యానంద్, పరత్‌వాగ్ దత్తా, తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ బీఎస్సీ ఓటీటీ శిక్షణ విద్యార్థికి నివాళి

ఎదులాపురం, సెప్టెంబర్ 22 : రిమ్స్ బీఎస్సీ ఓటీటీ శిక్షణ విద్యార్థి రాథోడ్ జితేందర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు మద్యం, పురుగుల మందు తాగించడంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన విషయం తెలిసిందే. నార్నూర్ మండలంలోని బోర్గాంకు చెందిన విద్యార్థి రాథోడ్ జితేందర్ మృతదేహానికి రిమ్స్ వైద్య కళాశాల వద్ద ఆదివారం వైద్యులు, గ్రామస్తులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ మాట్లాడుతూ రిమ్స్ బీఎస్సీ ఓటీటీ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థి మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబంలోని ఒకరికి పొరుగు సేవల విభాగంలో ఉద్యోగం కల్పించేందుకు కలెక్టర్ ఆదేశాలిచ్చారన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకొని ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు.

హిందీ భాషాభివృద్ధికి హిందీ సేవాసమితి కృషి

ఎదులాపురం, సెప్టెంబర్ 22 : జాతీయ భాషా హిందీ సేవలో హిందీ భాషా సమితి ఎల్లప్పుడు ముందుంటుందని సమితి జిల్లా అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఫూలే గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా స్థాయి హిందీ దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించి, పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్లుగాహిందీ ఉపాధ్యాయుల హక్కుల కోసం, హిందీ భాష సేవా సమితి హిందీ ఉపాధ్యాయుల హక్కుల కోసం, హిందీ భాషాభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ భాష సేవా సమితి కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే, కోశాధికారి చంద్రశేఖర్ అంబేకర్, ఉపాధ్యక్షుడు సాంబన్న శెండే, సంయుక్త కార్యదర్శి జావేద్ అలీ, చవాన్ రమేశ్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 22: సమగ్ర శిక్షలో కాంట్రాక్ పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భోజన్న అన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ కొదండరామ్‌కు ఉద్యోగులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చందు, సభ్యులు ప్రభాకర్, అర్జున్, నగేశ్, తదితరులు ఉన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 22 : ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలని ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతుల ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ కోదండ రామ్‌కు వినతి పత్రం అందజేశారు. సీఎంతో మాట్లాడి న్యాయం చేసేలా చూస్తానని ఎమ్మెల్సీ వారికి హామీ ఇచ్చారు.

రిమ్స్‌లో సెంటర్ ప్రారంభించాలి

ఎదులాపురం,సెప్టెంబర్22: జిల్లాలోని తలసేమియా, సికిల్ సెల్ పేషెంట్లకు రిమ్స్‌లో రక్తం ఎక్కించే సెంటర్ ప్రారంభించాలని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందించే ఏర్పాటు చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం ఎంపీ గోడం నగేశ్ నివాసంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్‌రఫీతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా ఉన్న తలసేమియా, సికిల్ సేల్ ఇమోఫిలియా సికిల్ పేషంట్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దివ్యాంగుల బిల్ 2016లో ఈ వ్యాధిగ్రస్తులను వికలాంగులుగా గుర్తించిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 13 జూన్ 2018 జీవో నంబర్ 5 ప్రకారం ఈ వ్యాధిగ్రస్తులను వికలాంగులుగా గుర్తించి జీవో జారీ చేశారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నంబర్ 5 ఇప్పటివరకూ అమలు చేయలేదన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేసేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తలసేమియా పిల్లలు వారి తల్లిదండ్రులు ఇన్నోసైట్స్ హెల్త్ కేర్ అసోసియేట్స్ వైద్యులు శ్యాంసుందర్, ఓంకార్‌నాథ్, శ్రీధర్, మెట్పల్లివార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 22: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమ కారుల పాత్ర ఎంతో కీలకమని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఆదివారం రాత్రి నిర్మల్ పట్టణంలోని పెన్షనర్ సంఘ భవన్‌లో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టి శేఖర్, విజయ్‌కుమార్, పాకాల రాంచందర్, ప్రభాకర్, డా. కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 22: ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలో ఆదివారం పీఆర్టీయూ కౌన్సిల్ సమావేశం జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోట నరేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శిగా బీవీ రమణారావు, అసోసియేట్ అధ్యక్షుడిగా కె. పరమేశ్వర్‌రెడ్డి, జీ ప్రేమదాస్, మహిళా అసోసియేట్ అధ్యక్షుడిగా సీహెచ్ వందన, ఉపాధ్యక్షుడిగా దాసరి బాపు, ఏ.గోపాల్, ఏ అశోక్‌రెడ్డి, పీ. రవీందర్‌రెడ్డి, కె.శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షుడిగా కె.రాధిక, కార్యదర్శులుగా కే రవీందర్, డీ.చంద్రశేఖర్, ఎం.శ్రీనివాస్, పీ.సాయన్న, ఏ గంగారాం, మహిళా కార్యదర్శిగా ఎల్ సునీత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్, ఎన్నికల అధికారులు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు బాల చందర్‌తాక్రే పాల్గొన్నారు.

సీఎంతో ఆదివాసులకు సమావేశం నిర్వహిస్తాం

• జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క

మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఉట్నూర్, సెప్టెంబర్ 21 : ఏజెన్సీలోని సమస్యల పరిష్కారానికి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆదివాసీ నాయకుల సమావేశం నిర్వహిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, వెంకటేశ్ ధోత్రే, ఎస్పీలు గౌష్ ఆలం, శ్రీనివాస్‌రావు, ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాలతో కలిసి రెండు రోజులుగా ఆదివాసులతో నిర్వహిస్తున్న సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆదివాసుల సమస్యలను పూర్తిగా వినడం జరిగిందన్నారు. శాంతియుత వాతావరణ ఏర్పాటుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఐటీడీఏలో నిధుల కొరత వల్ల పనులు చాలా వెనుకబడ్డాయన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాలను చట్టపరంగా న్యాయం జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. అనంతరం పలువురు మంత్రికి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా నాయకురాలు ఆత్రం సుగుణ పాల్గొన్నారు.

బైంసాలో 29 డెంగీ కేసులు

బైంసా, సెప్టెంబర్ 22 : బైంసాలో డెంగీతోపాటు వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. వర్షాలు, వాతావరణ మార్పులు, పారిశుధ్య లోపంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. గతేడాదికి మించి నమోదవుతున్న డెంగీ కేసుల నియంత్రణపై అధికారులు ఫోకస్ పెట్టడం లేదు. బైంసాలో రెండు నెలల్లోపే 29 డెంగీ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రతిరోజు ఓపీ 400 నుంచి 500 దాటుతుంది. ఇందులో డెంగీ నిర్ధారణ కోసం శాంపిల్స్‌ను టెస్టు చేస్తున్నారు. అంతేగాకుండా సర్కారు ఆసుపత్రిలో డెంగీ నిర్ధారణ రావడంతో చికిత్స జరుగుతున్నది. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో ప్లేట్‌లెట్స్ పడిపోతున్నాయని బిజినెస్‌కు తెర తీస్తున్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలకు బీ++గ్రేడ్

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 22 : మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో గల రిగిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాలకు న్యాక్ ఫీర్ టీం సందర్శనలో బీ++ గ్రేడ్ కేటాయించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ హరితా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 10,11 తేదీల్లో న్యాక్ టీం సభ్యులు సందర్శించారు. ఈ సందర్శనలో మంచి గ్రేడ్ సాధించడంలో కళాశాల సిబ్బంది ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ విజయానికి విద్యార్థులకు అందిస్తున్న క్రమ శిక్షణతో కూడిన విద్య, 100 శాతం పాస్ కావడం, విద్యార్థులు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడం ముఖ్య కారణమని అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సమాఖ్య ప్రధాన కార్యాలయానికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

బోథ్, సెప్టెంబర్ 22 : ఈనెల 27న మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణకు కమిటీ సభ్యులు ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆహ్వానపత్రం అందజేశారు.

ఎస్ఐకి సన్మానం

దస్తురాబాద్, సెప్టెంబర్ 22 : మూడు రోజుల క్రితం మండల నూతన ఎస్ఐగా శంకర్ బాధ్యతలను స్వీకరించారు. ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు ఆయన మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. పెర్కపల్లెకు చెందిన శివసేన యూత్ ఆధ్వర్యంలో ఎస్ఐని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి అర్జుల రాజనర్సయ్య, నాయకులు దుర్గం శంకర్, ఎండపెల్లి గంగన్న, బొమ్మెన గోపి, నన్న రాజు కుమార్, అల్తాటి రాజేందర్, శివసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సహకార సంఘాలతో దేశ ప్రగతి

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్,22: సహకార సంఘాలతో దేశప్రగతి జరుగుతుందని శ్రీరామ సహకార సంఘం అధ్యక్షుడు అగ్గనూరు వెంకటరెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘంలో ఆదివారం లోకమాన్య పరస్పర సహాయక పొదుపు సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా భూసారపు గంగాధర్, వైస్ చైర్మన్‌గా శివరాం వెంకటేష్, జనరల్ సెక్రటరీగా మహాజన్ సతీష్, జాయింట్ సెక్రటరీగా మైసర్ల వెంకటరమణ, కోశాధికారిగా నల్ల పురుషోత్తంరెడ్డి, జాయింట్ క్యాషియర్‌గా జటల శ్రీనివాస్, డైరెక్టర్లుగా కాస శ్రీనివాస్, నాలం మదన్‌మోహన్, రాపర్తి అనూష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఇందూరు విభాగ్ ప్రముఖ్ నిమ్మల ప్రతాప్‌రెడ్డి, రాజులవార్ దిగంబర్, సంఘం అధ్యక్షులు భూసారపు గంగాధర్, నూకల విజయ్‌కుమార్, నార్లపురం రవిందర్, మంచిరాల నాగభూషణం, పాంపట్‌వార్ అనురాధ, తాల్ల సుదర్శన్, బాబాపూర్ గోవందరావు, రాజారపు శ్రీనివాస్, ఆడెపు లలిత, మంచిర్యాల వినితరాణి తదితరులు ఉన్నారు.

గద్దర్ సంస్మరణ సభ

ఎదులాపురం, సెప్టెంబర్ 22 : ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రజా కవి, యుద్ధ నౌక గద్దర్ పాడిన పాటలు ప్రజలను ఆలోచింపజేసి వారిని ఏకతాటికి తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించాయని ఎమ్మెల్సీ కోదండ రామ్ అన్నారు. ఆదివారం ఎస్టీయూ భవన్‌లో ప్రజాకవి గద్దర్, సియసత్ ఎడిటర్ జహీరోద్దీన్‌ల సంస్మరణ సభను నిర్వహించారు. దీనికి ఆయన గద్దర్ కుమార్తె వెన్నెల, జహీరొద్దీన్ కుమారుడు ఫఖర్ అలీ ఖాన్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గద్దర్ కుమార్తె వెన్నెల పాటలు పాడి ఉత్సహ పరిచారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు మందల భాస్కర్, దరువు ఎల్లన్న, దుర్గం భాస్కర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవోస్ అధ్యక్షులు అశోక్, సంస్మరణ సభ ఆహ్వాన కమిటీ సభ్యులు సొగల సుదర్శన్, అశోక్, పరమేశ్వర్, సత్యవాన్, అర్ఫత్ ఖాన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వర్క్‌షాప్

ఎదులాపురం,సెప్టెంబర్22: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో బోస్ ఫెలోషిప్ భారత్ దేఖో, ఐటీడీఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాలుగు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోస్ సంస్థ వ్యవస్థాపకుడు అభిజిత్, డాక్టర్ అతిక్ బేగం, సహ వ్యవస్థాపకులు రొమీల కో ఆర్డినేటర్లు చంద్రకాంత్, గోపాల్, క్రునాల్ సౌజన్య, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శిక్షణ తరగతులు

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 22 : ఎస్సీఈఆర్టీ సహకారంతో విల్ టూ స్కాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ డైరెక్టర్ రామేశ్వర్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు 40 రోజుల తరగతులు కొనసాగుతున్నాయి.

రుషి పంచమి ఉత్సవాలు ప్రారంభం

సంప్రదాయ నృత్యాలు చేస్తున్న మథురా సమాజ్ కులస్తులు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 22 { ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అందునాయక్ తండా గ్రామంలోని జ్వాలాముఖీదేవి, కాళుబాబా, పాముబాబా ఆలయ ఆవరణలో ఆలయ మహారాజ్ రాంసింగ్‌బాబా ఆధ్వర్యంలో రుషి పంచమి ఉత్సవాలను మథుర సమాజ్ కుల స్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. రుషి పంచమి ఉత్సవాలకు రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి మథుర సమాజ్ భక్తులు తరలివచ్చి సంప్రదాయ ఆటాపాటలపై యువకులు, మహిళలు వేర్వేరుగా నృత్యాలు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాంసింగ్ మహారాజ్‌ను దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ మహారాజ్ రాంసింగ్ బాబా, గ్రామస్తులు చోపాడే బద్దుసింగ్, పడ్వాల్ గోపాల్‌సింగ్, గేబిసింగ్, రాజు నాయక్, చందర్‌సింగ్, గోపాల్‌నాయక్, రాముసింగ్, షేర్‌సింగ్ పాల్గొన్నారు.

శోభాయాత్రలో నృత్యం చేస్తున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో గణేశ్ నిమజ్జనం

బోథ్, సెప్టెంబర్ 22 : మండలంలోని సొనాల గ్రామంలో ఆదివారం లయన్స్ యూత్ వినాయకుని భక్తి శ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించారు. వినాయకున్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, రమేశ్ బత్తుల రమేశ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు పోతన్నను శాలువాతో సన్మానించారు. అలాగే కౌఠ(బీ) గ్రామంలో గణేశ్ నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు నవీన్, తిరుమల్, సభ్యులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

జైనథ్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జైనథ్, సెప్టెంబర్ 22 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991లో పదో తరగతి పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆదివారం లక్ష్మీపూర్ డ్యామ్ సమీపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఒకరికొకరు తమ కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైనథ్ 1991 ఎస్సెస్సీ బ్యాచ్ అధ్యక్షుడు ఆర్.రాజు, ఉపాధ్యక్షుడు మహిబూబ్, వ్యవస్థాపకులు ఎం.నాగేశ్వర్‌రావ్, ఈర్గల శివన్న, ఏ నారాయణ రెడ్డి, జీ నారాయణ రెడ్డి, ఎం.సంతోష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నేరడిగొండ, సెప్టెంబర్ 22 : బోథ్ మండలంలోని సొనాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం మండలంలోని కుంటాల జలపాతం వద్ద జరిగింది. 36 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ సంతోషాన్ని పంచుకున్నారు. గత ఆదిలాబాద్, ప్రస్తుత కామారెడ్డి ఆర్డీవో రాథోడ్ రమేశ్, ఎస్ఐ రహీం, మాజీ ఏఎంసీ చైర్మన్ రుక్మాన్‌సింగ్, ఆర్టీసీ డిపార్ట్‌మెంట్ పవార్ పత్తూసింగ్‌తో పాటు చాలా మంది కలిసిన వారిలో ఉన్నారు.

కుంటాలలో సమావేశమైన బాల్య మిత్రులు

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జాం గ్రామస్తులు

జాం గ్రామస్తుల ఆత్మీయ సమ్మేళనం

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్,22: నిర్మల్‌లోని టీఎన్జీవో భవన్‌లో నిర్మల్‌లో నివాసముంటున్న జాం గ్రామానికి చెందిన మిత్రబృందం ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా దర్శనం దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా దాసరి దశరథ్, కోశాధికారిగా దాత్రిక ప్రకాష్, ఉపాధ్యక్షులుగా ఎస్కే అజీజ్, ఉప కార్యదర్శిగా మహిపాల్ ప్రభుదాస్, సంయుక్త కార్యదర్శిగా వాసాల శేఖర్, గడ్డల భూమేశ్, కార్యవర్గ సభ్యులుగా దత్తాద్రి, పూర్వ మహేందర్, సలహాదారులుగా బీ. మల్లయ్య, ఎం. నరసయ్య, గోపాలకృష్ణారెడ్డి, దాత్రిక రమేశ్ గజేందర్, నవీన్‌రెడ్డి, భూమేశ్‌ను ఎన్నుకున్నారు.

వశిష్ట విద్యార్థుల ప్రతిభ

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 22 : నిర